

మెరుగైన వైద్యం అందించాలి

● డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్

చెన్నూరు, మే7 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ సూచించారు. బుధవారం పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించి వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రిలో అందించే వైద్యంపై ఆయన రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రోగులకు అందించే భోజనంతో మెను పాటించాలని, నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. ఆయనవెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణ ఉన్నారు.


హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

● సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రకాశ్

నస్పూర్, మే7 (ఆంధ్రజ్యోతి): హమాలీలకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటుచేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస ప్రకాశ్ డిమాండ్ చేశారు. నస్పూర్ పట్టణంలోని రైస్‌మిల్లుల వద్ద బుధవారం మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ముద్రించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు.

హమాలీల వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. హమాలీలు 50ఏళ్లు పైబడి ఉన్న వారికి ప్రతి నెల 9వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, అసంఘటిత కార్మికు లందరికి సామాజిక భద్రతచట్టం తేవాల న్నారు. ఈ నెల 20వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జిల్లాలోని అన్నిరంగాల హమాలీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు సురేందర్, మొగిలి, రాంచందర్, నాగన్న, శేఖర్, కొమురయ్య, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మేడివెల్లి రాజుకుమార్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పాలనాధికారులు..



- రెవెన్యూ పటిష్టానికి జీపీవో పేరుతో నియామకాలు
- పూర్వ వీఆర్వో, వీఆర్ఏల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- ఈ నెల 10 లేదా 18న పరీక్ష నిర్వహణ
- అర్హత పొందిన వారికి వెంటనే నియామక పత్రాలు
- జిల్లా నుంచి 206 మంది దరఖాస్తు

మంచిర్యాల, మే 7 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా గ్రామపాలన అధికారి (జీపీవో) పేరిట కొత్త ఉద్యోగ నియామకాలను చేపట్టబోతోంది. గతంలో బీఆర్ఎస్ హయాంలో గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో), గ్రామ రెవెన్యూ సహాయకుడు (వీఆర్ఏ) వ్యవస్థను రద్దు చేసి, అందులోని ఉద్యోగులను ఇతర శాఖల్లో సర్దుబాటు చేయగా, పై నిర్ణయం కారణంగా గ్రామాల్లో భూ సమస్యలు, సంక్షేమ పథకాల గుర్తింపు, సర్వేలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. దీంతో జీపీవో పోస్టుల ద్వారా రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేయడానికి శ్రీకారం చుట్టింది.

బదలాయింపుతో అన్యాయం....

2023 ఆగస్టులో జరిగిన వీఆర్ఏల బదలాయింపుల్లో వారి విద్యార్హతను బట్టి రెవెన్యూతో పాటు మున్సిపాలిటీ, నీటిపారుదల శాఖ కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, అటెండర్స్‌గా అవకాశం కల్పించారు. మంచిర్యాల జిల్లాలో 542 మంది వీఆర్ఏలు ఉండగా, ప్రస్తుతం రెవెన్యూ శాఖలో 260 మంది విధులు నిర్వహిస్తున్నారు. మిగతా వారిలో అధిక శాతం మందిని ఇతర శాఖల్లోకి పంపించారు. శాఖల బదలాయింపుల్లో భాగంగా వారంతా జీరో సర్వీసు నుంచి తిరిగి..

(తరువాయి 7లో)

ఇతర శాఖల్లో సర్దుబాటు...

గతంలో వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామాల్లో ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేశారు. భూములకు సంబంధించిన ప్రతిఅంశం పట్ల వారికి పూర్తిస్థాయిలో అవగాహన ఉంది. అయితే కొందరు అవినీతి సిబ్బందివల్ల వీఆర్వో, వీఆరే వ్యవస్థలనే అప్పటి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఆయా విభాగంలో పని చేస్తున్న వారిని ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేసింది. మంచిర్యాల జిల్లాలోనూ వీఆర్వో, వీఆర్ఏల సర్దుబాటు జరిగింది. 2022లో 167మంది వీఆర్వోలను 37శాఖల్లో సర్దుబాటు చేయగా, 2023లో 543మంది వీఆర్ఏలను 11శాఖల్లో సర్దు బాటు చేసింది. దీంతో గ్రామాల్లో భూ సర్వేలు, హక్కుల జారీ, విపత్తు సమాచార సేకరణ వంటి పనులు స్తంభించాయి. ఈ బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులపై పడ్డాయి. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో జిల్లాలోని 385 రెవెన్యూ గ్రామాలకు జీపీవోల నియామకం జరుగనుంది.

విద్యార్థులు సైంటిస్టులుగా ఎదగాలి : జిల్లా విద్యాధికారి యాదయ్య

మంచిర్యాలక్రైం, మే7(ఆంధ్రజ్యోతి): విద్యార్థిదశ నుంచి సైన్స్‌పై అవగాహన పెంపొందించుకొని సైంటిస్టులుగా ఎదగాలని జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. మంచిర్యాల పట్టణంలోని సైన్స్ కేంద్రంలో ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సైన్స్ అధికారి ఎస్. మధుబాబు ఆధ్వర్యంలో 13రోజులపాటు విద్యార్థులకు విజ్ఞానాన్ని ప్రయోగాత్మక నైపుణ్యాలు పెంపొందిస్తూ అనేక అంశాలను నేర్పించామన్నారు. విద్యార్థులు తయారు చేసిన ఆటోమెటిక్ వాటర్ సిస్టం, ఫైర్ కంట్రోల్ సిస్టం, ప్యాకింగ్ సెక్యూరిటి సిస్టం అనేక పరికరాలను విద్యార్థులు తయారు చేసి అధికారులకు వివరించారు. శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సైన్స్ ఎగ్జిబీసన్ ఇన్‌స్పైర్ పోటీల్లో తమ సత్తాచాటాలన్నారు. వేసవిలో సైన్స్ కేంద్రం తెరిచే ఉంటుందని ఆసక్తిగల వారు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, శ్రీమూర్తి, రాజేశం, తిరుపతి, లక్ష్మణ్, సంపత్ విద్యార్థులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ'కు అటవీ అనుమతులు రద్దు

- సుశ్మీర్‌లో నిలిచిన ఇళ్ల నిర్మాణం
- రిజర్వు ఫారెస్టులో ఉందని చెబుతున్న అధికారులు
- ఆందోళనలో లబ్ధిదారులు

6

క్రీడాకారులు కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

● కలెక్టర్ కుమార్ దీపక్



శిక్షణ శిబిరాల క్రీడాకిట్లను అందజేస్తున్న కలెక్టర్

నస్పూర్, మే7(ఆంధ్రజ్యోతి): వేసవి క్రీడా శిక్షణకు క్రీడా కిట్లు పంపిణీ చేస్తున్నామని, క్రీడాకారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా క్రీడా యువజన సేవలశాఖ అధికారి కీర్తిరాజ్‌వీరుతో కలిసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అందించిన క్రీడా కిట్లను పంపిణీ చేశారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ వేసవి సందర్భంగా ప్రత్యేక క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఈ శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా సెంటర్ బాక్సింగ్ కోచ్ చిలువేరు రాజేశ్, ఫుట్ బాల్, వాలీబాల్, కరాటే కోచ్‌లు వనిత, రవి, పున్నం చంద్ పాల్గొన్నారు.

బంద్ విజయవంతం



చెన్నూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఐక్యవేదిక సంఘం నాయకులు, ప్రజలు

చెన్నూరు, మే 7 (ఆంధ్రజ్యోతి) : జమ్ముకాశ్మీర్‌లోని పహెల్గాంలో గత నెల 22న జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా చెన్నూరు పట్టణంలో బుధవారం తలపెట్టిన బంద్ విజయవంతమైంది. ఐక్యవేదిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణ బంద్‌కు పిలుపునివ్వగా అన్ని వ్యాపార వాణిజ్యసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించి సాంఘీభావం తెలిపారు. పార్టీలకతీతంగా అన్ని పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, ప్రజలు అయ్యప్ప స్వామి ఆలయం నుంచి కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ పట్టణ పుర వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి నివాళులర్పించి మౌనం పాటించారు. ఉగ్రవాదుల చర్యలను ఖండించారు. ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు మద్దతు తెలుపుతూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



గంగిపెల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

జైపూర్, మే 7 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గంగిపెల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారమే ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన హద్దుల కంటే ఎక్కువగా ఇండ్లు నిర్మిస్తే బిల్లులు మంజూరు కావన్నారు. ఇండ్ల నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావు, హౌజింగ్ ఏఈ కాంక్ష, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు మద్దతు

● జిల్లా పరిశ్రమ శాఖ జనరల్ మేనేజర్ రవి కిరణ్

నస్పూర్, మే 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల బలోపేతం చేసేదిశగా చర్యలు చేపట్టామని జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ రవి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు మద్దతుతో ఎంఎస్ఎం కింద తెలంగాణ ప్రభుత్వం ఎంటర్ప్రైజెస్ డెవలప్ మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తుందన్నారు. తద్వారా మార్కెట్ యాక్సిస్, క్రెడిట్ లభ్యత పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు సేవలను అందిస్తామన్నారు. అర్హులైన అనుభవం కలిగిన అభ్యర్థులను ప్రతి జిల్లాకు ఒక మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్‌కోసం దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మేనేజ్‌మెంట్, కామర్స్, ఇంజనీరింగ్ నేపథ్యంలో గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్‌కు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ నెల 10 తేదిలోగా దరఖాస్తులను ఆన్‌లైన్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేయాలని, ఇతర వివరాలకు నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో ఎస్-25లో గల జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

చెన్నూరు, మే 7 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్ కోరారు. బుధవారం పట్టణంలోని ఎంఆర్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ భద్రత వారోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెగిపోయిన విద్యుత్ తీగలను, వర్షాల కారణంగా విరిగి పడి ఉన్న విద్యుత్ స్తంభాలను ముట్టుకోవడంవల్ల విద్యుత్‌ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రైవేటు వ్యక్తులు కానీ, వినియోగదారులు కానీ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఫీజులు మార్చడం చేయరాదన్నారు. ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్నా అధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రమాదాలనివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో డీఈ ఎంఎం కైసర్, ఏడీఏ బాలకృష్ణ, చెన్నూరు ఏఈ శ్రీనివాస్, కొమ్మెర ఏఈ శ్రీనివాస్,కోటపల్లి ఏఈ వెంకటేశ్వర్లు, జైపూర్ ఏఈమనోహర్, భీమారం ఏఈ శంకర్‌లు ఉన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



క్రీడాకారులను అభినందిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు

మందమర్రి టౌన్, మే 7(ఆంధ్రజ్యోతి) : ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని తిరువన్నమలైలో జరిగే 40వ జాతీయ స్థాయి సౌత్ జోన్ హ్యాండ్‌బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఉమ్మడి ఆదిలాబాద్ నుండి ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరిలో మహిళ విభాగానికి సంబంధించి పెంచికల్‌పేటకు చెందిన శివాణి, మర్లవాయికి చెందిన ఆత్రం ధనలక్ష్మి, పురుషుల విభాగంలో బెజ్జూర్‌కు చెందిన ప్రవీణ్‌లు ఎంపికయ్యారు. బుధవారం వీరిని హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్‌రావు, ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్‌లు అభినందించారు. మంచి ప్రతిభ కనబరిచిన జట్టు విజయానికి తోడ్పడాలన్నారు. హ్యాండ్ బాల్ క్రీడాభివృద్ధికి తమ అసోసియేషన్ కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్‌రెడ్డి, కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ మాత జయంతి



తాండూర్‌లో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

లక్షెట్టిపేట, మే 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అయిన వాసవీమాతా జయంతి వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించారు. మహిళలు వేకువజామునే ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆవోపా సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

తాండూర్ : తాండూర్ మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో బుధవారం తాండూర్ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వాసవీమాత జయంతి వేడుకలను ఘనంగ ఆనిర్వహించారు. మహిళలు ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వినాయకరావు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 107ఏ కార్పొరేట్ వైస్ చైర్మన్ సంతోష్‌కుమార్,ఆలయ కమిటీ అధ్యక్షుడు బోనగిరి చంద్రశేఖర్, అధ్యక్షుడు మదుసూదన్‌రావు, అక్షయ, సంతోష్, సత్యనారాయణ, రమేష్, హేమలత, సువర్ణ, విజయ, సునీత, ఇందిరమ్మ, విజయలక్ష్మి, మాధవి పాల్గొన్నారు.

జన్నారం : మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి సహిత నాగదేవత దేవాలయంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ మాత జయంతి వేడుకలను బుధవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మాజీ సర్పంచు జక్కు భూమేష్, ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, వర్తక సంఘం అధ్యక్షుడు వామన్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



తడిసిన ధాన్యం పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

మందమర్రిరూరల్, మే 7(ఆంధ్రజ్యోతి) : అకాల వర్షాలతో తడి సిన వరిధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీజేపీ నాయకుడు దేవరనేని సంజీవరావు, వంజరి వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం వెంకటాపూర్, పొన్నారం గ్రామాల్లో తడిసిన వరిధాన్యాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. రైతులు కష్టపడిన పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వస్తే సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో వర్షాలకు ధాన్యం తడిసిందన్నారు. తడిసిన ధాన్యాన్ని కొని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్, రవి, రాజయ్య, మల్లేశం, రాజేష్, రమేష్, లచ్చయ్య, రామకృష్ణ శ్రీనివాస్, సత్తయ్య పాల్గొన్నారు.

చిన్నారులకు ప్రాణసంకటం..

- ఆర్థిక స్థోమత లేక చికిత్సకు దూరం
- నేడు ప్రపంచ తలసేమియా దినోత్సవం



రక్తం ఎక్కించుకుంటున్న తలసేమియా వ్యాధి గ్రస్తులు

మందమర్రిరూరల్, మే 7 (ఆంధ్రజ్యోతి) : చిన్నారులకు తలసేమియా ప్రాణసంకటంగా మారుతోంది. తోటిపిల్లలతో సరదాగా ఆడుకునే వయస్సులో తలసేమియా వ్యాధి బారినపడి నరకం అనుభవిస్తున్నారు. చిన్నారుల జీవితాలను తలసేమియా అంతం చేస్తుంది. ఖరీదైన వైద్యం కావడం..ఆర్థిక స్థోమతలేక చికిత్స చేయించుకోకపోవడంతో ఎంతో మంది కాలం చేస్తున్నారు. మే 8వ తేదీ ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా కథనం..

తలసేమియా వ్యాధిసోకిన వారు ప్రతి 15రోజులకు ఒకసారి రక్తమార్పిడి చేయించుకోవాల్సి ఉంటుంది. లేకపోతే వారి ప్రాణాలను ముప్పు వాటిల్లే అవకాశం ఉంటుంది. తలసేమియా ఒక జన్యు సంబంధమైన వ్యాధి. ఇది సోకిన వారి పెదాలు ,కళ్లు తెల్లబడడం, కడుపు ఉబ్బడం, చేతులు, కాళ్లు వాపులు రావడం, రక్తం లెవెల్ తగ్గిపోవడం, ఎప్పుడూ నీరసంగా ఉండడం వంటి లక్షణాలో బాధపడుతుంటారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సుమారు వెయ్యి మందికి పైగా తలసేమియా వ్యాధిగ్రస్తులు ఉన్నారు. వీరంతా మంచిర్యాలలోని రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నడిచే బ్లడ్ బ్యాంకులో ఉచితంగా రక్తాన్ని ఎక్కించుకుంటున్నారు. ఈ వ్యాధి ఎక్కువగా గిరిజన గ్రామాల్లో విస్తరిస్తుంది. వ్యాధి పట్ల సరైన అవగాహన లేకపోవడం, వ్యాధి సోకితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల రోజురోజుకూ విస్తరిస్తోంది. ముఖ్యంగా సింగరేణి ప్రాంతాల్లో ఈ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తోంది. తలసేమియా వ్యాధికి బోన్‌మ్యారో మార్పిడి మార్చడమే చికిత్స. ఈ చికిత్స చాలా ఖరీదైంది కావడంతో వ్యాధిగ్రస్తులు ఎవరు చికిత్స చేయించుకోలేకపోతున్నారు. హైదరాబాద్, బెంగుళూర్, తమిళనాడు, ముంబైలాంటి నగరాల్లో మాత్రమే ఈ వైద్యం అందుబాటులో ఉంది. బోన్‌మ్యారో చికిత్సకు సుమారు రూ. 25లక్షల నుంచి 35లక్షల ఖర్చు అవుతుంది. వ్యాధి సోకిన వారం దరూ నిరుపేదలు కావడంతో ఈ చికిత్స అందనిద్రాక్షగా మారింది. ప్రపంచ తలసేమియా దినోత్సవం మే 8వ తేదీని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాల్సి ఉంది. వ్యాధిగ్రస్తులకు రక్తంకొరత ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛంద సంస్థలు రక్తదాన శిబిరాలను నిర్వహించి రక్తం బ్లడ్ బ్యాంకు లకు అందజేస్తున్నారు. సింగరేణి సంస్థ రక్తదాన శిబిరాలను నిర్వహించి రక్తం అందిస్తుంది. వ్యాధి గ్రస్తులు చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్తుండగా ప్రభుత్వం వారికి ఉచిత బస్ పాస్‌లు అందించాలని బాధితులు కోరుతున్నారు. తలసేమియా వ్యాధి నిర్మూలన కోసం మందమర్రికి చెందిన కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్‌లు ఎంతో కృషి చేస్తున్నారు.

సదరం సర్టిఫికెట్ ఇవ్వాలి ..

● కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటి ఉపాధ్యక్షుడు



తలసేమియా వ్యాధిగ్రస్తులను ప్రభుత్వం వికలాంగులుగా గుర్తించి సదరం సర్టిఫికెట్‌లు అందజేసి పింఛన్‌లు ఇవ్వాలి. ఆరోగ్యశ్రీ పథకంలో డెస్ఫరాల్ ఇంజక్షన్‌లు, ఇన్‌ఫ్యూజా పంప్‌లను ఉచితంగా అందించాలి. వ్యాధిగ్రస్తులకు ఉచితంగా బస్‌పాస్‌లు అందించాలి. వ్యాధి నిర్మూలనకోసం అవగాహన సదస్సులు నిర్వహించాలి. ప్రభుత్వమే బోన్ మ్యారో చికిత్స ఉచితంగా చేయించాలి. స్వచ్ఛంద సంస్థలు, సింగరేణిసంస్థ రక్తదాన శిబిరాలను నిర్వహించి రక్తం అందించాలి. సింగరేణి తలసేమియా వ్యాధి గ్రస్తులకు ఎంతో చేయూతనందిస్తుంది.

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్యాయత్నం


చికిత్స పొందుతున్న బక్కయ్య

నెన్నెల, మే 7 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని గంగారంలో అప్పుల బాధతో ఓ కౌలురైతు పురుగుల మందు తాగి మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన కడారి బక్కయ్య రెండెకరాల పొలం కౌలుకు తీసుకొని వరి సాగు చేస్తున్నాడు. పంట పెట్టుబడి కోసం రూ. 3 లక్షల వరకు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేశాడు. వానాకాలం సీజన్‌లో నష్టం రాగా, యాసంగిలో సైతం అకాల వర్షాలకు పంట దెబ్బతిన్నది. పెట్టుబడి సైతం చేతికి రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తోచడం లేదని బక్కయ్య తన భార్య మమత వద్ద బాధపడేవాడు. అదే బాధతో మంగళవారం రాత్రి ఇంట్లోనే పురుగు ల మందు తాగి పడిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆటోలో చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బక్కయ్యకు భార్యతో పాటు ముగ్గురు కొడుకులు ఉన్నారు.

బైక్‌లు చోరీ చేస్తున్న నిందితుల అరెస్టు



మాట్లాడుతున్న డీసీపీ భాస్కర్

జన్నారం, మే 7 (ఆంధ్రజ్యోతి): ఒక ముఠాగా ఏర్పడి ద్విచక్రవాహనాలను చోరీ చేస్తున్న నిందితులను పోలీసులు బుధవారం పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేస్తున్నారు. డీసీపీ భాస్కర్ జన్నారం పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన బత్తుల పరమేష్, రెంకల నరేష్, కొట్టె బానేష్, జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన లావుడ్య హరికృష్ణ, మురిమడుగు గ్రామానికి చెందిన సంపంగి రమేష్‌లు ఒక ముఠాగా ఏర్పడి ద్విచక్రవాహనాలను దొంగతనం చేస్తున్నారు. మార్చి 5న జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పోచారం గ్రామానికి చెందిన కంచర్ల నరేష్ జన్నారం మండల కేంద్రంలోని ఉడిపి హోటల్ వద్ద తన ప్యాషన్ ప్రో వాహనాన్ని నిలిపి వెళ్లాడు. బయటకు వచ్చి చూసే సరికి బైక్ కనిపించలేదు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 7న ఉదయం వాహనాలను తనిఖీ చేస్తుండగా ప్యాషన్ ప్రో వాహనంపై వస్తున్న బత్తుల పరమేష్, రెంకల నరేష్ పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు పట్టుకుని విచారించారు. పోలీసుల విచారణలో బానేష్, హరికృష్ణ, రమేష్‌లతో కలిసి వాహనాలు దొంగతనాలు చేస్తున్నారని ఒప్పుకున్నారు. వీరు మంచిర్యాల, జగిత్యాల, జన్నారం, తదితర ప్రాంతాల్లో 12 ద్విచక్రవాహనాలను దొంగలించారు. ఇందులో బత్తుల పరమేష్, రెంకల నరేష్, లావుడ్య హరికృష్ణలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి 12 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో మరో నిందితుడు సంపంగి రమేష్ పాత కేసులో జైలులో ఉండగా కొట్టె బానేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ద్విచక్రవాహనాలను కొనుగోలు చేసినా, అమ్మినా నిజ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన తర్వాతనే కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిందితులను పట్టుకున్న పోలీసులను డీసీపీ అభినందించారు. సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, లక్షెట్టిపేట సీఐ నరేందర్, ఎస్ఐ రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఆసుపత్రికి పంపించిన డీసీపీ

జన్నారం, మే 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతగూడ- పైడిపెల్లి మధ్యలోని ప్రధాన రహదారిపై బుధవారం మంచిర్యాల నుంచి జన్నారానికి బైక్‌పై వస్తున్న మంచిర్యాలకు చెందిన మాచర్ల వెంకటేష్, మాచర్ల బాపురావులు బైక్ అదుపు తప్పి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. ఎవరూ పట్టించుకోకపోవడంతో కాసేపు అలానే ఉండిపోయారు. మంచిర్యాల నుంచి జన్నారానికి వస్తున్న డీసీపీ భాస్కర్ గాయాలపాలైన వారిని గమనించారు. గాయాలైన వారిని ఆటోలో మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం మంచిర్యాలలోని ఆసుపత్రికి తరలించారు.


సుశ్మీర్‌లో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు

ఇందిరమ్మకు అటవీ అనుమతుల అడ్డు

- సుశ్మీర్‌లో నిలిచిన ఇళ్ల నిర్మాణం
- రిజర్వు ఫారెస్టులో ఉందని చెబుతున్న అధికారులు
- ఆందోళనలో లబ్ధిదారులు

బెజ్జూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పలు చోట్ల ఇందిరమ్మ ఇళ్ల పనులకు అటవీ శాఖ అనుమతులు అడ్డుగా నిలుస్తున్నాయి. ప్రభుత్వం అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా గ్రామస్థులు ఎంతో సంతోషించారు. అయితే వారికి ఆదిలోనే హంసపాదు ఎదురైంది. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ఇటీవల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. ఇంటి పనులు చేపట్టేందుకు అటవీ అనుమతులు అడ్డంకిగా మారడంతో ఏం చేయాలో తోచక ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు ఇళ్లు మంజూరు అయిందని సంతోషించాలో మరోవైపు అటవీ అధికారులు అడ్డు పడుతున్నారని బాధపడాలో తెలియక సతమతమవుతున్నారు. బెజ్జూరు మండలంలోని సుశ్మీర్ గ్రామాన్ని అధికారులు పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. మొదటి విడతలో ఇందిరమ్మ పథకం కింద 22ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. అర్హులను ఎంపిక చేయడంతో వారంతా ఉన్న ఇళ్లను తొలగించి పనులను ప్రారంభించారు. పునాదులు తవ్వేందుకు, ఇంటి నిర్మాణానికి అవసరమైన సామగ్రి సమకూర్చుకునేందుకు వేల రూపాయలు ఖర్చు చేశారు. పనులు చేపడుతున్న సమయంలో సుశ్మీర్ గ్రామం రిజర్వు ఫారెస్టులో ఉందని ఇక్కడ ఇళ్లను నిర్మించకూడదని అటవీ అధికారులు అడ్డుపడుతున్నారు. దీంతో కొత్త ఇంటి నిర్మాణంతో సంతోషంగా ఉంటామన్న లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

ఇళ్లను తొలగించి..

లబ్ధిదారుల జాబితాలో పేరు ఉండడంతో పలువురు పాత ఇళ్లను తొలగించారు. ఆ స్థలంలో కొత్తగా నిర్మాణాల కోసం పిల్లర్లు వేసేందుకు గుంతలు తవ్వి సిద్ధం చేసుకున్నారు. ఆ సమయంలో అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. ఉన్న ఇళ్లను తీసివేశామని, కొత్త నిర్మాణాలను వేసుకోవద్దని అధికారులు సూచించడంతో ఇప్పుడేం చేయాలో తెలియక పనులు ప్రారంభించిన వారు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో 22ఇళ్లు మంజూరయ్యాఇ. ఇందులో 18ఇళ్లు రిజర్వు ఫారెస్టు స్థలంలో చేపడుతున్నారని, అక్కడ ఇళ్లు, బోర్లు వేయకూడదని అటవీ శాఖ అధికారులు అడ్డుపడుతున్నారు. ఇంటి కోసం ఇప్పటికే వేల రూపాయలతో సిమెంటు, ఇసుక, స్టీలు అందుబాటులో ఉంచుకున్నామని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.. ఎన్నో ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్నామని, గతంలో అధికారులు కూడా ఎలాంటి అభ్యంతరం చేయలేదని వాపోతున్నారు. అదే స్థలంలో కొత్తగా నిర్మాణం చేపడుతున్న సమయంలో ఇప్పుడేందుకు అడ్డుపడుతున్నారని ప్రశ్నిస్తున్నారు. ఉన్న ఇంటిని కూల్చివేయడంతో వర్షాకాలంలో తమ పరిస్థితి ఏంటని ఆవేదన చెందుతున్నారు. గతంలో ఎన్నడూ లేని ఆంక్షలు ఇప్పుడెందుకు పెడుతున్నారని వాపోతున్నారు. ఇళ్లు మంజూరుతో సంతోషించామని. నిర్మాణాలు మొదలు పెట్టాక ఇప్పుడేం చేయాలని వాపోతున్నారు. అధికారులు స్పందించి ఇంటి నిర్మాణాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రిజర్వు ఫారెస్టులో ఉన్నందునే...

శ్రావణ్‌కుమార్, ఇన్‌చార్జి రేంజ్ అధికారి, బెజ్జూరు

సుశ్మీర్ గ్రామం రిజర్వు ఫారెస్టులో ఉన్నందున అక్కడ పర్మినెంట్ ఇళ్లు నిర్మించుకోవద్దు. గ్రామంలో సర్వేలు చేసేటప్పుడు అధికారులకు తెలియజేశాం. ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు, బోర్లు వేసుకునే అవకాశం లేదు. పర్మినెంట్ ఇళ్లు కాకుండా రేకుల షెడ్డు లాంటివి వేసుకోవాలి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాత్రమే పనులు నిలిపివేశాం.



ఉన్న ఇంటిని కూల్చివేశాం.. మడావి భారతి, సుశ్మీర్

ఇందిరమ్మ పథకంలో పేరు ఉండడంతో ఉన్న ఇంటిని కూల్చివేశాం. ప్రభుత్వం మా గ్రామాన్ని మొదటి విడతలో ఎంపిక చేసి ఇళ్లు మంజూరు చేసింది. పనులు మొదలు పెట్టాక అటవీ అధికారులు ఇళ్లు నిర్మించకూడదని ఆంక్షలు పెడుతున్నారు. ఉన్న ఇంటిని కూల్చివేశాం. వర్షాకాలంలో ఎక్కడ ఉండాలి. అధికారులు న్యాయం చేయాలి.

పోక్సో కేసులో ఒకరికి పదేళ్లు జైలు శిక్ష

రెబ్బెన, మే 7 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం గోలేటికి చెందిన చునర్కార్ మహేందర్ అనే వ్యక్తి పోక్సో కేసులో పది సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.60వేల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి ఎం వీ రమేశ్ బుధవారం తీర్పు చెప్పారని రెబ్బెన సీఐ బుద్ధ స్వామి తెలిపారు. మండలానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన చునర్కార్ మహేందర్ లైంగికదాడికి పాల్పడ్డాడని చెప్పారు. బాలిక వద్ద కొంత నగదు, బంగారం తీసుకున్నాడని తెలిపారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై డీకొండ రమేశ్ కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారని తెలిపారు. కోర్టులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో బుధవారం జడ్జి పదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించారని తెలిపారు

సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు

రెబ్బెన, మే 7 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వైద్యులతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బెల్లంపల్లి ఏరియా అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏరియా ఆసుపత్రిలో వారంలో కొన్ని రోజులు ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం జనరల్ మెడిసిన్, అర్థోసర్జన్, సైక్రియాటిస్ట్, ప్రతి మంగళవారం జనరల్ మెడిసిన్, గైనాకాలజిస్ట్‌తో పాటు తదితరులతో వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్సైకి సన్మానం

కెరమెరి, మే 7 (ఆంధ్రజ్యోతి): కెరమెరి ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మధుకర్‌ను బుధవారం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో రాజేశ్వర్, వనస్పతి, తుకారాం, దేవేందర్ పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి సదస్సులు



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాల్గొన్న సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

పెంచికలపేట, మే 7 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ సూచనల మేరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. పెంచికలపేట మండలంలోని దరోగపల్లి, చెడ్వాయి గ్రామాల్లో బుధవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజు భూ భారత నూతన ఆర్‌ఓఆర్ చట్టంను ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని పెంచికలపేట మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసిందన్నారు. ఈ నెల 20 వరకు మండలంలోని 19 గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించిప్రజల నుంచి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒక్కొక్క గ్రామంలో మూడు రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతి దరఖాస్తును నమోదు చేయనున్నామని అన్నారు. ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండలంలో మూడు బృందాలను ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రకారం నిర్ణీత తేదీలలో దరఖాస్తులు స్వీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సాదాబైనామాలు, లావుని పట్టా భూములు కొనుగోలు చేసిన వారి వివరాలు తీసుకొని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల ప్రజలకు సమస్యలకు సంబంధించి దరఖాస్తు నమూనాను ముందుగానే అందిస్తున్నామని చెప్పారు. దరఖాస్తులో ఉన్న వివరాలు రాసి రెవెన్యూ సదస్సుల్లో అందించాలని సూచించారు. అధికారులకు సహకరించాలని తెలిపారు. దరఖాస్తుదారుల వివరాలు నమోదు చేయాలని పరిష్కారానికి వీలున్న దరఖాస్తులను అక్కడే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం చెడ్వాయి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రాలకు వచ్చే రైతులకు ఇబ్బందులు లేకుండా తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాన్నారు. గోనెసంచులు, టార్పాలిన్లు అందుబా టులో ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు, కవిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు క్వింటాళ్ల నకలీ పత్తి విత్తనాలు పట్టివేత


పట్టుబడిన నిందితులు

కాగజ్‌నగర్ టౌన్, మే 7 (ఆంధ్రజ్యోతి): పెంచికలపేట మండలంలో బుధవారం నాలుగు క్వింటాళ్ల నకిలి బీటీ పత్తి విత్తనాలను పట్టుకుని నలుగురిపై కేసు నమోదు చేశామని టాస్క్‌ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ అన్నారు. స్థానికంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ జిల్లాల నుంచి పెంచికలపేట మండలానికి పత్తి విత్తనాలు సరఫరాకు చేస్తున్నారనే ముందస్తు సమాచారం ఉందన్నారు. ఈ మేరకు మండల శివారులో గల వంతెన వద్ద తనిఖీలు నిర్వహించామన్నారు. తనిఖీల్లో రెండు వాహనాల్లో ఊష సుబ్బారావు (ప్రభుత్వ ఉపాధ్యాయుడు), పలమరి సురేష్ (ఆత్మకూరు, కర్నూలు జిల్లా) రాచకొండ నగేష్ (భీమిని), ఇనుముల రవి (సోమగూడెం, మంచిర్యాల జిల్లా) రెండు కార్లలో పత్తి విత్తనాలను తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. పట్టుబడిన నాలుగు క్వింటాళ్ల పత్తి విత్తనాల విలువ రూ. 12 లక్షలు ఉంటుందన్నారు. కార్లను స్వాధీ నం చేసుకొని పత్తి విత్తనాలను పోలీసు స్టేషన్‌లో అప్పగించామని తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై వెంకటేశ్, పోలీసులు మధు, రమేష్, మహమూద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి


మాట్లాడుతున్న రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రియాజ్


వాంకిడి, మే 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రియాజ్ అన్నారు. మండల కేంద్రంలోని జైత్వాన్ బుద్ధ విహార్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సంవిధాన్ బచావో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండల కమిటీ సభ్యులు ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో కూడిన గ్రామ కమిటీలను నియమించాలని సూచించారు. దీని ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించేంలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగునక్క, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుర్నలే నారాయణ, దుర్గం ప్రశాంత్, జేపీ సుధాకర్, దీపక్‌ముండె, గణేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర గ్రంథాయాల సంస్థ చైర్మన్ రియాజ్ అన్నారు. మండల కేంద్రంలో పాత ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న సమస్యలను లైబ్రరియన్ సదానందంను అడిగి తెలుసుకు న్నారు. గ్రంథాలయంలో పాఠకులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రంథాలయానికి పక్కా భవనం నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించిందన్నారు. సత్వరమే భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుం టామన్నారు. . గ్రంథాల యాని కి పక్కా భవనం నిర్మించాలని పాఠకులు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే సక్కు, ఆదిలాబాద్ పార్లమెంటు ఇన్‌చార్జీ సుగుణ, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

పార్టీ కోసం కష్ట పడిన వారికే పదవులు

తిర్యాణి, (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలపేతానికి కష్టపడిన వారికే పదవులు దక్కుతాయని రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రియాజ్ అన్నారు. తిర్యాణి మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు సాగర్ నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన సంవిధాన్ బచావో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను అవమాన పరిచే విధంగా బీజేపీ నాయకులు మాట్లాడుతున్నారని చెప్పారు. దానికి దీటుగా కార్యకర్తలు సమాధానం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రతి పక్షాల వైఖరిని ఎండగట్టాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, సుగుణక్క, అనీల్‌గౌడ్, సాగర్ పాల్గొన్నారు.



కార్మికుల సంక్షేమానికి కృషి

మందమర్రి టౌన్/శ్రీరాంపూర్, మే 7 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని బీఎంఎస్ అధికార ప్రతినిధి యాదగిరి సత్తయ్య అన్నారు. ఢిల్లీలో కోలిండియా లిమిటెడ్(సీఐఎల్) అపెక్స్ జేసీసీ సమావేశంలో బుధవారం సింగరేణి బొగ్గు గని కార్మికులకు మూడు దుస్తులకు 12,500 రూపాయలు చెల్లించాలని నిర్ణయించామని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తకాపు లక్ష్మారెడ్డి, బీఎంఎస్ జాతీయ అధ్యక్షుడు పాలొన్నారని తెలిపారు. పలు సమస్యలపై చర్చించామని, రానున్న రోజుల్లో పరిశ్రమల సవాళ్లు, ఉపాధి అవకాశాల గురించి మాట్లాడినట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమానికి తమ యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

శ్రీరాంపూర్, మే 7 (ఆంధ్రజ్యోతి): కేన్సర్ బాధిత కుటుంబానికి శ్రీరాంపూర్‌లోని ఆర్కే 6 గని ఉద్యోగులు బుధవారం ఆర్థిక సహాయం అందించారు. జనరల్ మజ్దూర్ కార్మికుడు కల్వల సంపత్ కేన్సర్ బారినపడి చనిపోయాడు. అతని కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆర్కే 6 గని ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, అధికారులు స్వచ్ఛందంగా జమ రూ. లక్ష 2 వేల 500లు గని మేనేజర్ తిరుపతి చేతుమీదుగా కల్వల సంపత్ సతీమణి లతకు అందజేశారు. బాధిత కుటుంబానికి సహాయం అందించిన ఉద్యోగులకు యన అభినందనలు తెపారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి కె. శ్రీనివాస్, పిట్ ఇంజనీర్ శ్యాం కుమార్, సంక్షేమాధికారి సురేందర్, పిట్ కార్యదర్శి సంఘం సదానందం, నాయకులు గొర్రె నర్సయ్య, కారుకూరి నగేష్, చిలుక రాంచందర్, సురేష్, కంది శ్రీనివాస్, ఇతర యూనియన్ల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే సహించబోము

శ్రీరాంపూర్, మే 7 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగాలు ఇప్పిస్తామని అక్రమాలకు పాల్పడితే సహించబోమని సింగరేణి సీఎండీ బలరాం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, బదిలీలు చేయిస్తామని, మెడికల్ అన్‌ఫిట్ చేయిస్తామని, ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ ఉద్యోగాలకు ఎంపికైన వారిని మెడికల్ ఫిట్ చేస్తామని డబ్బులు తీసుకునే మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీకి అందిస్తే రూ.10 వేల పారితోషికం కూడా ఇప్పిస్తామని తెలిపారు. అవినీతి దందాలు నడిపేవారిని, వారికి సహకరించేవారిని కఠినంగా శిక్షిస్తామని పేర్కొన్నారు. ఇలాంటివి గమనిస్తే సింగరేణి విజిలెన్స్ విభాగం ఫోన్ నంబర్ 9491144104కు సమాచారం ఇవ్వాలని సూచించారు. దీనిపై చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు.

నెట్‌బాల్ సబ్ జూనియర్ పోటీలకు జట్టు ఎంపిక

ఆసిఫాబాద్, మే 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో బుధవారం నెట్‌బాల్ సబ్ జూనియర్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అలీబీన్ అహ్మద్ తెలిపారు. పోటీల్లో 60 మంది పాల్గొన్నారని చెప్పారు. 12 మంది బాలురు, 12 మంది బాలికలు మొత్తం 24 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 16 నుంచి 18 వరకు జనగాంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి, సీనియర్ క్రీడాకారులు కీర్తన, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు



మాట్లాడుతున్న రూరల్ సీఐ శ్రీనివాస్‌రావు

కాగజ్‌నగర్ టౌన్, మే 7 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి, దహెగాం, కాగజ్‌నగర్‌లోని ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను బుధవారం కాగజ్‌నగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం రాత్రి కాగజ్‌నగర్ రూరల్ సీఐ శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. గత నెల 2న రాత్రి కాగజ్‌నగర్ పట్టణంలోని కాపువాడ ఆంజనేయ స్వామి ఆలయంలో, దహెగాం మండలంలోని బోర్లకుంట గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు, కాగజ్‌నగర్ మండలం బట్టుపల్లి గ్రామంలోని భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో చోరీ జరిగిందని చెప్పారు. ఈజీగా డబ్బు సంపాదించి జల్సాలు చేయాలనే ఉద్దేశ్యంతో చోరీ చేసినట్లు నింది తులు ఒప్పుకున్నారు. నిందితులు త్రిదండపాణి అనిల్‌కుమార్ (పెద్దపల్లి జిల్లా, హనుమంతునిపేట), బాణాల లక్ష్మణ్ (పెద్దపల్లి)లను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై పెద్దపల్లి, వేములవాడ, వెల్గటూరు, సుల్తానాబాద్, పొత్కపల్లి, వీణవంక, ధర్మారం, మల్యాల, రామగిరి పోలీసుస్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయని తెలిపారు. మరో నిందితుడు పైడి అజయ్ (పెద్దపల్లి జిల్లా రాంపలి) పరారీలో ఉన్నాడన్నారు. కూలీ పని చేసుకునే అనిల్ కుమార్, మెకానిక్ అజయ్ కలిసి ఈనెల 2న భాగ్యనగర్ రైలులో కాగజ్‌నగర్ చేరుకున్నారని అన్నారు. రాత్రి దహెగాం వెళ్లి అక్కడి గుడి తాళాలు పగులగొట్టి చోరీ చేశారని తెలిపారు. తిరుగు ప్రయాణంలో కాగజ్‌నగర్ మండలంలోని బట్టుపల్లి ఆలయంలో చోరీ చేశారని అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని పంచముఖ హనుమాన్ ఆలయంలో కూడా చోరీ చేసినట్లు నింది తులు ఒప్పుకున్నారని సీఐ తెలిపారు. చోరీ చేసిన సొత్తును పెద్దపలిలోని జువెల్లరీ షాపులో బాణాల లక్ష్మణ్‌కు రూ. 2లక్షలకు అమ్మారని తెలిపారు. నిందితుల నుంచి రెండు వెండి కిరీటాలు, వెండి మకుటం, వెండిహారం, వెండి నామాలు, వెండి పాదుకలు, బంగారు పుస్తెల తాడును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సమావేశంలో రూరల్ ఎస్సై సందీప్ కుమార్ పాల్గొన్నారు.

మజ్జిగ, పులిహోర పంపిణీ

మందమర్రి టౌన్, మే 7 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో వ్యాపారస్థులు బుధవారం హనుమాన్ ఆలయం వద్ద అల్పాహారం, మజ్జిగను పంపిణీ చేశారు. కన్యకా పరమేశ్వరి వాసవి మాత పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. వ్యాపార కమిటీ నాయకులు తమ్మిశెట్టి విజయ్, గంప ఆంజనేయులు మాట్లాడారు. గడ్డం అనిల్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

●పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం కన్యకాపరమేశ్వరి వాసవి మాత పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమె చిత్రపటం వద్ద వివిధ పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ పండితులు సునిల్‌శర్మ మాత విశిష్టతను వివరించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

బెల్లంపల్లి, మే7(ఆంధ్రజ్యోతి): నేడు పట్టణంలో 132కేవీ విద్యుత్ పనుల నిమిత్తం విద్యుత్ అంతరాయం ఉంటుందని డీఈ రాజన్న తెలిపారు. కాల్‌టెక్స్ గాంధీనగర్, గంగారాంనగర్, శ్యాంనగర్, హనుమాన్ బస్తీ, అశోక్‌నగర్, బూడిద గడ్డ బస్తీ, సుబాస్‌నగర్, శాంతిగని, రడగంబాల బస్తీల ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి పది గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని కోరారు.

కాసిపేట: నేడు కాసిపేట మండలంలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎన్‌పీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లి 132కేవీ సబ్‌స్టేషన్‌లో కొత్త పవర్ ట్రాన్స్‌ఫారంను బిగిస్తున్నందున మండలంలోని కొండాపూర్ సబ్‌స్టేషన్ ఉన్న గ్రామాలకు గురువారం ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కన్నెపల్లి, మే 7 (ఆంధ్రజ్యోతి) : కన్నెపల్లి మండలంలోని నాయకునిపేట, మెట్‌పల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం బెల్లంపల్లి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కన్నెపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు రామాంజనేయ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రోహిత్, నాయకులు సాయి, మాజీ సర్పంచులు హంసహన్మంతు పాల్గొన్నారు.

చెదలు పడుతున్న కలప

పట్టించుకోని అధికారులు
శిథిలావస్థలో కలప డిపో


అమ్మకానికి సిద్ధంగా ఉన్న కలప

జన్నారం, మే 7 (ఆంధ్రజ్యోతి): కవ్వాల కర్ర అంటేనే రాష్ట్రంలో మంచి పేరుంది. కవ్వాల కర్ర అంటే తాజా ఎర్ర సాగతో కూడుకుని ఉండడమే కాకుండా ఎక్కువ రోజులు మన్నికగా ఉంటుందని బావిస్తారు. కవ్వాల టైగర్ జోన్‌లోని జన్నారం డివిజన్ పరిధిలో గల కలప డిపోలో ఉన్న కర్రకు పెట్టింది పేరు. గతంలో కలప డిపోను ఆనుకుని సామిల్ ఉండేది. దాన్ని నమ్ముకుని సుమారు 60 నుంచి 70 మంది సామిల్‌లో పనిచేయ డమే కాకుండా డిపోలో కూలీలుగా పనిచేసేవారు. రాను రాను సామిల్‌ను పూర్తిగా మూసివేయడంతో కలప డిపో కళ తప్పింది.

గతంలో నుంచి పోలిస్తే

కవ్వాల టైగర్ జోన్‌లో జన్నారం మండల కేంద్రంలో ఉన్న కలప డిపో ఎంతో మందికి ఉపాధి కల్పించింది. ప్రతీ నెల 23న వేలం పాట ఉండేది. ఉమ్మడి రాష్ట్రం నుంచి కాంట్రాక్టర్‌లు, సామిల్ నిర్వాహకులు అత్యధికంగా తరలి వచ్చి వేలం పాటలో పాల్గొనే వారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే కాంట్రాక్టర్‌లు కవ్వాల కర్రకు ప్రత్యేక గుర్తింపు ఉండేది. దీంతో కవ్వాల కలప అంటేనే పెట్టింది పేరు అని చెప్పవచ్చు. అయితే ఇప్పుడు పూ ర్తిస్థాయిలో కలప కొనే వారు కరువయారు.

కలప లేకనే కొనుగోలు తగ్గింది

కవ్వాల అటవీ ప్రాంతంలో స్మగ్లర్లు తరలిస్తున్న కల పను అటవీ శాఖ అధికారులు పట్టుకోవడం లేక పోతే తనిఖీలు నిర్వహించి దొరికిన కలపను డిపోలో పెట్టేవారు. గతంలో అటవీ ప్రాంతంలో ఏండ్ల నాటి చె ట్లు పడిపోవడం, స్మగ్లర్లు చెట్లను నరికివేసి వదిలి ఉ న్న కలపను కలప డిపోకు అధికారులు తరలించి

ధర ఎక్కువే...

కవ్వాల కలపకు బయట మార్కెట్‌లో దొరికే మహారాష్ట్ర కలపతోపాటు యుపీ, తదితర రాష్ట్రాల నుంచి వచ్చే కలప ధర కంటే కవ్వాల కలపకు ప్రభుత్వం నిర్ణయించిన ధర సుమారు స్క్వేర్ మీటర్‌కు రూ. 2800 నుంచి 4,600 వరకు ఉండేది. దీంతో ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకున్న టేకు కలపకు రూ. 1600 నుంచి 3 వేల వరకు లభించడంతో ఆసక్తి కనబర్చడం లేదు. దీంతో ఎక్కువగా స్థానిక కలప కవ్వాల కలప కావాలనుకునే వారు మాత్రమే వస్తున్నారు.

వేలం పాట నిర్వహించేవారు. అయితే ఇప్పుడు కలప స్మగ్లింగ్ నిరోధించడంతో కలప రవాణ తగ్గింది. దీనికి తోడు అటవీ ప్రాంతంలో ఉన్న కలపను తరలించ రాదనే టైగర్ జోన్ నిబంధనలు ఉండడంతో ఉన్న కలప ఎక్కడికక్కడే ఉంచుతున్నారు. దీంతో కలప చెదలు పట్టి మట్టిలో కలిసిపోతుంది. కలప డిపోలో ఆశించిన రీతిలో లభించకపోవడంతో కాంట్రాక్టర్లు ఆసక్తి కనబర్చడం లేదు.

కలపకు చెదలు

కవ్వాల అభయారణ్యంలో గతంలో అటవీ ప్రాంతం నుంచి కలప స్మగ్లింగ్ అధికంగా జరిగేది. దీంతో అటవీ శాఖ అధికారులు దాడులు చేసే కలపను పట్టుకునే వారు. కలపను డిపోకు తరలించడంతో కొంత మేర కలప లాట్లను గ్రేడ్ 1, 2, 3లుగా విభ జించి లాట్లుగా చేసే వారు. గ్రేడ్ 3 లాట్లు కొనుగోలు జరపడంలో కాంట్రాక్టర్లు ఆసక్తి చూపేవారు కాదు. అనుకున్న రీతిలో ఉండే కలపను మాత్రమే వేలం పాటలో దక్కించుకునే వారు. గ్రేడ్ 3 కలప మూలన పడి ఉండడంతో చెదలు పట్టి మట్టిలో కలిసిపోయే పరిస్థితికి వచ్చింది.

నిర్వహణ లోపం

కవ్వాల టైగర్ జోన్ పరిధిలోని భీమారం కలప డిపో ఎత్తివేసి జన్నారం డిపోలో కలిపారు. అయినా కలప ఎక్కువ స్థాయిలో రాకపోవడంతో అధికారులు సైతం కలప నిర్వహణ తీరుతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. కలప లాట్ల కిందకు పక్కనే ఉన్న హరిత రిసార్టు, మురికి కాలువల నీరు లాట్ల కిందకు రావడంతో కలప పూర్తిస్థాయిలో చెదలు పట్టి చెడిపోతుంది. మరో పక్క ఏళ్ల తరబడి కలప డిపోలో ఎక్కడ వేసిన కలప అక్కడే ఉండడంతో వర్షానికి తడుస్తూ ఎండకు ఎండుతూ విలువైన కలప మట్టి పాలవుతుందనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా కలప డిపోపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రతీ నెల 23న వేలం వేస్తున్నాం

: తిరుపతి, డీఆర్‌వో

ప్రతి నెల 23వ తేదీన ఉన్న కలప కోసం వేలం పాట నిర్వహిస్తున్నాం. కొంత కలప కోర్టు కేసు పరిధిలో ఉండడంతో పూర్తిస్థాయిలో వేలం వేయలేకపోతున్నాం. పాత కర్ర ఉన్నప్పటికీ కొనుగోలు దారులు ఆసక్తి చూపకపోవడంతో వేలంలో పెట్టలేకపోతున్నాం.


శిథిలావస్థకు చేరిన కలప డిపో

గ్రామాల్లో పాలనాధికారులు...

(5వ పేజీ తరువాయి)

ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించాల్సి వచ్చింది. దీంతో ఇంతకాలం చేసిన కాలాన్ని కోల్పోవలసి వచ్చింది. ఇదిలా ఉండగా రెవెన్యూశాఖలో అనేక సంవత్సరాలు పని చేసినప్పటికీ వారందరూ ఆయా శాఖల్లో జీరో సర్వీసు నుంచి ఉద్యోగ ప్రస్థానం మొదలు పెట్టారు. దీంతో పదిహేను, పదహారు ఏళ్ల నుంచి చేసిన సర్వీసు అంతా వృథా అయిపోయింది. కొద్ది రోజుల్లో వీఆర్వో నుంచి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతులు పొందుతారన్న తరుణంలో గత ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ వ్యవస్థను రద్దు చేయడంతో అర్హత ఉన్న వారంతా సర్వీసులను కోల్పోయి పదోన్నతులకు దూరమయ్యారు.

దరఖాస్తుల స్వీకరణ...

జీపీవో నియామకాల కోసం పూర్వ వీఆర్వో, వీఆర్ ఏలలో డిగ్రీ అర్హతలున్నవారి నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. దీంతోపాటు ఇంటర్ పూర్తిచేసి, ఐదేళ్ల వీఆర్‌వో అనుభవం ఉన్న వారిని ఎంపిక చేస్తారు. వీరికి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. కాగా జీపీవో పోస్టులకు ఇతర శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న 60 మంది వీఆర్‌వోలు, 160 మంది వీఆర్‌ఏలు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో స్క్రూటినీ అనంతరం మొత్తం 206 మందిని పరీక్ష రాసేందుకు అర్హులుగా గుర్తించారు. వీరి కోసం ఈ నెల 10న లేదా 18న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనుండగా, అర్హత పొందిన వారికి ప్రభుత్వం జీపీవోలుగా నియామక పత్రాలు అం దజేయనున్నారు.

సమస్యల పరిష్కారానికే భూభారతి


సమ్మర్ క్యాంపును పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

భీమారం, మే 7 (ఆంధ్రజ్యోతి) : భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి తెచ్చిందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మండలంలోని పోలంపల్లి, మద్దికల్ గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి గ్రామసభల్లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మద్దికల్‌లో 64 మంది, పోలంపల్లిలో 48 మంది రైతులు దరఖాస్తులు అందించారని వీటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. డీఈవో కృష్ణ, తహసీల్దార్ సదానందం పాల్గొన్నారు. అనంతరం పోలంపల్లి, మద్దికల్ గ్రామాల్లోని పాఠశాలల్లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన అభివృద్ధికి సమ్మర్ క్యాంపులు ఎంతో ఉపయోగ డపడతాయన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నెన్నెల, మే 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన్నవెంక టాపూర్‌లో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాట చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేష్ బుధవారం ప్రారంభించారు. పంటను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,320, బీ గ్రేడ్‌కు రూ. 2,300లు మద్దతు ధర ఉందన్నారు. ఆన్‌లైన్ చెల్లింపులతో ఎలాంటి అవకతవకలు, మోసాలకు తావుండదన్నారు. రైతులు సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవలని కోరారు. సెర్ప్ సీఏ లక్ష్మణ్, నాయకులు జలంపల్లి భీష్మయ్య, అర్క నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వివేక్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చెన్నూరు, మే 7 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటకస్వామిపై కొంత మంది బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకుని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. బుధవారం చెన్నూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి నియోజకవర్గ అభివృద్ధికి రూ. 200 కోట్లతో పనులు చేపడుతున్నారన్నారు. కొంత మంది బీఆర్ఎస్ నాయకులు పాత ఎస్టీమేషన్‌లు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తూ అప్పటి ఎమ్మెల్యే బాల్క సుమనే ఈ పనులు చేశాడని, ఇప్పుడు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేస్తున్నారని పేర్కొనడం సిగ్గు చేటన్నారు. అసత్య పోస్టులు పెడితే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు హేమంతరెడ్డి, రఘునందన్‌రెడ్డి, రాజాగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కన్నయ్య కుటుంబానికి డీటీడీవో పరామర్శ

వేమనపల్లి, మే 7 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల మంగెనపల్లి గ్రామానికి చెందిన నాయిని కన్నయ్య యజమాని వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసు కోగా ఆయన కుటుంబాన్ని బుధవారం జిల్లా గిరిజన శాఖ అధికారి జనార్దన్ పరామర్శించారు. కన్నయ్య భార్య స్వరూప, తల్లి ఎల్లక్కలను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కన్నయ్య మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని వారు పేర్కొన్నారు. జనార్దన్ మాట్లాడుతూ కన్నయ్య కుటుంబానికి చెందిన భూమిని అక్రమంగా పట్టా చేయిం చుకున్న ఎనగంటి హరీష్‌పై చర్యలు తీసుకుని పట్టాను రద్దు చేసి కన్నయ్య కుటుంబీకుల పేరు మీద పట్టా చేసి ఇస్తామని తెలిపారు. కొడుకు అఖిల్ చదువు కోసం బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో జాయిన్ చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజన్న, పున్నం కన్నయ్య కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వినతి పత్రం అందించారు. గిరిజన అధికారి అశోక్, నాయిని ఎల్లక్క, స్వరూప, పోశం, లచ్చన్న, మొండి పాల్గొన్నారు.


కన్నయ్య కుటుంబీలతో మాట్లాడుతున్న గిరిజన శాఖాధికారి జనార్దన్

విస్తృతంగా వాహనాల తనిఖీ

బెల్లంపల్లి, మే7 (ఆంధ్రజ్యోతి): పట్టణంతో పాటు మండలంలో వన్‌టౌన్, టూటౌన్ తాళ్లగురిజాల పోలీసులు బుధవారం రాత్రి వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమాన విధించారు. అలాగే బ్రీత్ ఎనలైజర్‌తో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేసి మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాదారులు నిబంధనలు పాటించాలని పోలీసులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సబ్‌డివిజన్‌లోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.


డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్న ఎస్ఐ

చదువు నేర్చిన మహిళలు అన్నింట్లో ముందుంటారు

కాసిపేట, మే 7(ఆంధ్రజ్యోతి): చదువు నేర్చుకున్న మహిళలు అన్ని రంగాల్లో ముందుంటారని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని వెంకటాపూర్ అభ్యసన కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. మహిళ చదువుకోవడంతో మోసాల బారి నుంచి కాపాడుకోవచ్చన్నారు. అలానే కుటుంబాభివృద్ధి పిల్లలను చదువుల్లో ఉత్తమంగా తీర్చిదిద్దుకోవచ్చాన్నారు. గ్రామాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, తహసీల్దార్ భోజన్న పాల్గొన్నారు.

నకిలీ విలేఖరి అరెస్టు

లక్షెట్టిపేట, మే 7(ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట మండలం శాంతాపూర్ గ్రామానికి చెందిన గుర్రాల శశిధర్‌రెడ్డి అనే నకిలీ విలేఖరిని అరెస్టు చేసినట్లు ఎస్సై గోపతి సురేష్ బుధవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం నిందితుడు శశిధర్ రెడ్డి, విలేఖరి అని చెబుతూ ఆస్తి విషయంలో తన తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా కొడుతుండడంతో తల్లి తండ్రులు లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా విలేఖరి పేరు చెబుతూ ప్రజలను ఇబ్బంది పెడుతూ స్వలాభం కోసం వార్త కథనాలు రాస్తున్నాడని తెలియడంతో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్సై పర్కొన్నారు.

ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ర్యాలీ

కోటపల్లి, మే 7 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో బుధవారం బీజేపీ పార్టీ జనరల్ సెక్రటరీ కందుల వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు, యువకులు జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ఆర్మీ తీవ్రవాద స్థావరాలపై దాడి చేసినందుకు మద్దతుగా జై ఆర్మీ, జై భారత్ అంటూ నినాదాలు చేపట్టారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే వ్యాధి నివారణ

కోటపల్లి, మే 7 (ఆంధ్రజ్యోతి) : క్షయ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే సులువుగా వ్యాధి నివారించవచ్చని వైద్యాధికారిణి అరుణశ్రీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ వ్యాధిపై పలువురికి అవగాహన కల్పించారు. వ్యాధి సోకిన వారు బలవర్ధకమైన ఆహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. అనంతరం 50 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. క్షయ వ్యాధి సూపర్‌వైజర్‌లు అశోక్, సాయిరెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కన్నెపల్లి, మే 7 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల మృతిచెందిన టేకులపల్లి మాజీ సర్పంచు కొమ్మ లక్ష్మీ కుటుంబాన్ని బుధవారం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగరావు పరామర్శించారు. కుటుంబీకులను ఓదార్చారు. బీరయ్య, సురేష్, రంగారావు, కిష్టయ్య, రాగులయ్య, నాగేశ్వర్‌గౌడ్, వెంకటి, శేఖర్, రామచంద్రు, కిస్టయ్య, రవీందర్‌లు పాల్గొన్నారు.

అకాల వర్షం..తడిసిన ధాన్యం

నెన్నెల, మే 7 (ఆంధ్రజ్యోతి) : రైతన్నను వాన గండం వీడటం లేదు. ఈ పాటికే రెండు సార్లు అకాల వర్షంతో నష్టపోయిన రైతులను బుధవారం ఉదయం గాలి వాన మరింత నష్టాన్ని చేకూర్చింది. గంటన్నర పాటు వేగంగా ఈదురుగాలులతో పాటు భారి వర్షం కురిసింది. నెన్నెల, నందులపల్లి, మైలారం, ఆవడం, గొళ్లపల్లి, చిత్తాపూర్, కొత్తూరు గ్రామాల్లో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. మామిడి కాయలు నేలరాలి పనికిరాకుండా పోయాయి.

దండేపల్లి: బుధవారం తెల్లవారుజామున అకాల వర్షం కురువడంతో రైతులు అరగోస పడ్డారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం బస్తాలు తడిసిపోతున్నాయి. వర్షానికి తడవకుండా ఉండేందుకు ధాన్యం కుప్పలపై కవర్లు తీసుకవచ్చి కప్పుతూ నానా తంటాలు పడుతున్నారు. ఇప్పటికై అధికారులు స్పందించి తూకం వేసిన ధాన్యం బస్తాలను రైస్ మిల్లులకు తరలించాలన్నారు.

మందమర్రిరూరల్ : మండలంలో బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి సారంగపల్లి, పొన్నారం, వెంకటాపూర్ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. వర్షానికి వడ్లు ముద్దయ్యాయి. తడిసిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకుంటున్నారు. ప్రభుత్వం సకాలంలో లారీలు పంపించకపోవడంతోనే ధాన్యం తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనాలని రైతులు కోరుతున్నారు.


దండేపల్లిలో తడిసిన ధాన్యం బస్తాలు

చెన్నూరు : మండలంలో బుధవారం తెల్లవారుజామున అకాల వర్షం కురిసింది. పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంపై రైతులు వెంటనే కవర్లు కప్పారు. కొన్నిచోట్ల కవర్లపై నీరు చేసి ధాన్య కొంత మేర తడిసిపోయింది.

హాజీపూర్: బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షానికి వరి కల్లాలోని ధాన్యం తడిసిముద్దయింది. కోతకో యాల్సిన పొలాలు నేలకొరిగాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండలంలోని పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో వర్షం నీరు చేరి ధాన్యం తడిసిపోయింది. రైతుల ధాన్యం కుప్పలు వర్షం నీటితో తడిసాయి. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆలస్యం చేయడంతోనే తూకం కావడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హాజీపూర్ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన 600 బస్తాలు మిల్లుకు తరలించకపోవడంతో తడిసి ముద్దయినష్టం వాటిల్లినట్లు రైతులు పేర్కొన్నారు.

నీలగిరి వనాలతో అధిక లాభాలు

నెన్నెల, మే 7 (ఆంధ్రజ్యోతి) : నీలగిరి వనాలు మానవాళికి అధిక ప్రయోజనాలు చేకూరుస్తాయని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ కాగజ్‌నగర్ డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి అన్నారు. వనాల పెంపకానికి ప్రజలు సహకరించాలని కోరారు. టీజీఎఫ్‌డీసీ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని 'నీలగిరితో నా స్నేహం' పేరిట బుధవారం బొప్పారంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ శివారులోని ప్లాంటేషన్‌కు ప్రజలను తీసుకెళ్లి అవగాహన కల్పించారు. కాగితం తయారీకి ముడి సరుకుతో పాటు పర్యావరణ పరిరక్షణకు నీలగిరి వనాలు తోడ్పడుతాయన్నారు. వందల ఎకరాల్లో సాగు చేస్తుండటంతో అధిక మొత్తంలో ఆక్సిజన్ విడుదలై పరిసర ప్రాంతాల్లో కాలుశ్యం నియంత్రణలో ఉంటుందన్నారు. మంచిర్యాల, బెల్లంపల్లి ప్లాంటేషన్ మేనేజర్లు గోగు సురేష్‌కుమార్, సునీత, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ దుర్గం నరేష్, సిబ్బంది మొండి, సత్తయ్య, షాహిద్, సంజీవ్ ఉన్నారు.


మాట్లాడుతున్న డివిజినల్ మేనేజర్ శ్రీశ్రావణి

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

బెల్లంపల్లి, మే7 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు కేటాయించాలని కోరుతూ బుధవారం ఎంపీడీవోకు సీపీఐ నాయకులు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 17గ్రామ పంచాయతీలను గ్రామ సభల ద్వారా ఇండ్లు ఎంపిక చేయాల్సింది ఉండగా కొందరు నాయకులు ఇష్టారాజ్యంగా అర్హతలేనప్పటికీ ఇండ్లను కేటాయించుకున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగలేదని కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకొని అనర్హులను లబ్ధిదారులుగా ప్రకటించారని పేర్కొన్నారు. అర్హత లేనివారికి ఇందిరమ్మ ఇండ్లను రద్దు చేసి అర్హులైన కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, నాయకులు మేకల రాజేశం, గొమాస గంగారాంలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గర్మిళ్ల : వేసవి సెలవుల్లో విద్యార్థులందరు పట్టణాలను వదిలిపెట్టి గ్రామాలకు వెళ్లి ప్రజల జీవన స్థితి గతులు తెలు సుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం మంచి ర్యాలలోని మార్క్స్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పీడీఎస్‌యూ ఆవిర్భావం నుంచి వేసవి సెలవుల్లో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి ప్రజల జీవనస్థితి గతులపై అధ్యయనం చేస్తుందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 7 నుంచి 13 వరకు రాష్ట్రంలోని గ్రామాలకు తరలండి అనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు శ్రీకాంత్, గణేష్, వెంకటేష్, దీపాలక్ష్మీ, వంశీ పాల్గొన్నారు.

●ఉగ్రవాదుల దాడులకు నిరసనగా కేంద్రం చేపడుతున్న ఆపరేషన్ సింధూర్‌కు ప్రజలందరు మద్దతు తెలపాలని లైఫ్ స్కిల్స్ మోటివేషనల్ స్పీకర్ సురభి స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు.

మంచిర్యాల క్రైం: గురునానక్ కా ర్యాలయంపై చర్యలు తీసుకోవాలని మంచిర్యాల నగరపాలక సంస్థ కార్యాలయంలో ఐక్య విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు బచ్చలి ప్రవీణ్‌కుమార్ గోపాల్, సల్మాన్, పాల్గొన్నారు.

నస్పూర్ : నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం తలసేమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో 6వ తేది నుంచి 12వ తేది వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. నస్పూర్ పీహెచ్‌సీలో ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లకు తలసేమియా వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. సదస్సుకు జిల్లా ఉప వైద్యాధికారి సుధాకర్ నాయక్‌తో పాటు రెడ్ క్రాస్ సోసైటీ సభ్యులు, ఏఎన్‌ఎంలు, సూపర్ వైజర్లు, ఆశా వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

- 4,45,049 ఎకరాల్లో పంటల అంచనా
- 6.70 లక్షల పత్తి విత్తనాల ప్యాకెట్లు అవసరమని ప్రతిపాదన
- ప్రభుత్వానికి నివేదించిన వ్యవసాయాధికారులు

వానాకాలం సాగు ప్రణాళిక ఖరారు



ఆసిఫాబాద్, మే 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వానాకాలం పంటల సాగు ప్రణాళిక ఖరారైంది. నీటి వనరుల ఆధారంగా క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు రైతుల నుంచి పంటల వివరాలు సేకరించి అంచానాలు రూపొందించారు. ఇప్పటి నుంచే వానాకాలం సాగుకు అన్నదాతలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దుక్కులు దున్నడం సేంద్రియ ఎరువులను పంట చేలలో వేయడం వంటి పనులు ప్రారంభించారు. ఇదే సమయంలో ప్రభుత్వం కూడా వానాకాలం(ఖరీఫ్) సాగు ప్రణాళికలను ఖరారు చేసింది.

● విత్తనాల కోసం..

జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో పంట సాగుకు అంచనాలు వేసిన అధికారులు విత్త నాల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపారు. జిల్లాలో రైతులు అధికంగా వర్షాధార పత్తి పంట వైపే ఆధార పడుతున్నారు. ఈ ఏడాది వానాకాలం సైతం అధికంగా పత్తి సాగు చేసేందుకు రైతులు సన్నమద్ధవుతున్నారు. జిల్లాలో 4,45,049 ఎకరాల్లో పంటలు సాగ వుతాయి. ఇందులో మూడో వంతు పత్తిని సాగు చేయనున్నట్లు అధికారులు అంచనాలు వేశారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాక పోవడం, ఉన్న ప్రాజెక్టుల కాలువలు మరమ్మతులకు నోచుకోక పోవడంతో వర్షాధార పంటలనే రైతులు ఆశ్రయిస్తున్నారు. దీంతో జిల్లాలో మొత్తం విస్తీర్ణంలో అగ్రభాగం పత్తి సాగునే చేపడుతున్నారు. జిల్లాలో పత్తి పంట 3,35,363 ఎకరాల్లో సాగయ్యే అవకాశాలు ఉన్నట్లు అంచనాలు రూపొందించి నివేదికలు పంపించారు. దీని కోసం జిల్లాలో 6,70,726 పత్తి విత్తన ప్యాకెట్లు, 14,215 క్వింటాళ్ల వరి, 1,217 క్వింటాళ్ల కంది విత్తనాలు అవసరమని అంచనా వేశారు.

● గ్రామాల వారీగా..

అధికారులు పంటల సాగుపై గ్రామాల వారీగా పట్టికలు రూపొందించారు. జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 4,45,049 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవు తాయని అధికా రులు అంచనాలు వేశారు. ఇందులో అధిక శాతం మంది రైతులు పత్తినే సాగు చేయనున్నారని భావిస్తున్నారు. ఈ మేరకు 6.70 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అవ సరమని ప్రభుత్వా నికి నివేదికలు పంపారు. జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం కంటే పెరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారు లు లెక్కలు వేశారు. పత్తి 3,35,363 ఎకరాలు, వరి 56,861 ఎకరాలు, కంది 30,430 ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మొక్కజొన్న, జొన్న, పెసర, మినుములు, సోయాబీన్, మిరప, వేరుశెనగ, ఆముదాలు, నువ్వులు 22,395 ఎకరాలలో సాగయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనాలు రూపొందించారు.

● కృత్రిమ కొరత లేకుండా..

జిల్లాలో ఎరువుల కృత్రిమ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ఈ వానా కాలం సీజన్‌లో సాధారణ సాగుకు మించి పంటలు సాగవుతాయని అంచనాలు రూపొందించిన అధికారులు జిల్లాకు అవసరమయ్యే ఎరువుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. యూరియా 60,081 మెట్రిక్ టన్నులు, డీఏపీ 40.0 54 మెట్రిక్ టన్నులు, ఎంఓపీ 10,013 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 20,027 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 20,027 మెట్రిక్ టన్నులు, అలాగే జిల్లాకు కావాల్సిన ఇతర ఎరువుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపారు.

వానాకాలం సాగుకు అంచనాలు రూపొందించాం..

\- రావూరి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి



జిల్లాలో వానాకాలం సాగుకు అంచనాలు రూపొందించాం. జిల్లా వ్యాప్తంగా 4,45,049 ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉంది. ఇందుకు గానూ ఇప్పటికే అన్ని మండల వ్యవసాయాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాం. మండలాల వారీగా పం టల సాగు, అవసరమైన విత్తనాలపై ప్రతిపాదనలు తెప్పించుకున్నాం. దానికి అనుగుణంగానే ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేశాం.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించిన కాలనీవాసులు

వాంకిడి, మే 7 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయాలని బుధవారం మండల కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీవాసులు ఎంపీడీవో కార్యాలయం ఎందుట బైఠాయించారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జేపీ సుధాకర్, దీపక్‌ముండె వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏనిమిదేళ్ల నుంచి కాలనీలో నివాసము ఉంటున్నా ఇంత వరకు ప్రజలకు పంచాయతీ అధికారుల ఇంటి నంబరు ఇవ్వలేదని చెప్పారు. వారి నుంచి ఇంటి పన్నులు తీసుకోవడం లేదన్నారు. ఇటీవల కాలనీలోని ముగ్గురికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని చెప్పారు. ఇంటికి సంబంధించిన ధ్రువపత్రాలు లేవన్న కారణంతో వారిని జాబిత నుంచి తొలగించారని అన్నారు. కాలనీలో నివాసము ఉంటున్న వారికి తహసీల్దార్ కార్యాలయం నుంచి ఇచ్చిన పట్టా పత్రాలు ఉన్నప్పటికీ అధికారులు కాలనీవాసులకు ఇంటి నంబరు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. కాలనీవాసులకు గ్రామ పంచాయ తీలో ఇంటి నంబరు ఇచ్చి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇంటి పట్టా పత్రం ఉండి అర్హులైన వారుంటే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మండల ప్రత్యేక అధికారి రాథోడ్ భిక్కు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

వాసవి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్, మే 7 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలోని వాసవి మాత ఆలయంలో బుధవారం వాసవి మాత జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు రాజశేఖర్ శర్మ, శేఖర్ శర్మ, నరేష్ శర్మల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అష్టాదశ హారతులు నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని ప్రధాన వీధుల్లో అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వంకర్, వెంకన్న, మురళీ, శ్రీనివాస్, కృష్ణమూర్తి, కిశోర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్, ప్రమోద్, దిలీప్, సతీష్, శ్రీనివాస్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న వాసవి మాత ఆలయంలో బుధవరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత జయం తిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో కుంకుమార్చన, అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం నాయకుల చంద్రశేఖర్, రమేష్, మహేష్, సంతోష్, శ్యామల, కిరణ్‌కుమార్, పెంటయ్య, శంకరయ్య, వినోద్, పాల్గొన్నారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వాసవి మాత జయంతి ఉత్సవాలను ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు వాసవి మాత చిత్ర పటానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ సంఘం నాయకులు పవన్‌కుమార్, అశోక్, సతీష్, విశ్వనాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

ఆసిఫాబాద్‌రూరల్, మే 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంకుశాపూర్, తేలివాడ, గొల్లగూడ గ్రామాలకు చెందిన సుమారు 60 మందికిపైగా గ్రామస్థులు, యువకులు బీజేపీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ మల్లికార్జున్‌ల ఆధ్వర్యంలో బుధవారం బీజేపీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వా నించారు. పార్టీలో చేరిన వారిలో వంకర్, గణేష్, వెంకటేష్, తిరుపతి, మల్లేష్, బాలాజీ, సంతోష్, శ్రావణ్, ప్రకాష్, రమేష్, సుభాష్, మహేష్, నాందేవ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు పెంటయ్య, శ్రీకాంత్, వెంకన్న, జయరాజ్, ప్రహ్లాద్, ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

రెబ్బెన, మే 7 (ఆంధ్రజ్యోతి): దళారులను నమ్మిమోసపోవద్దని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. రెబ్బెన మండలం ఇందిరానగర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులు వ్యవసాయదారుల వద్దకు వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని అన్రాను. రైతులు వారిని నమ్మి వరి ధాన్యాన్ని అమ్ముకోవద్దని చెప్పారు. వారు గిట్టుబాటు ధర ఇవ్వక పోవడంతో పాటు తూకంలో తేడా చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ రాంమోహన్ రావు, ఏపీఎం వెంకటరమణ శర్మ, సీసీ తిరుపతి తదితరులు ఉన్నారు.

విద్యుత్ తీగలు తెగి పడి రెండు ఎద్దులు మృతి

కెరమెరి, మే 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని సుల్తాన్‌గూడ గ్రామంలో బుధవారం విద్యుత్ తీగలు తెగి పడిన ప్రమాదంలో కరెంట్ షాకుకు గురై రెండు ఎద్దులు మృతి చెందాయి. గ్రామానికి చెందిన ముస్తాఫా అనే వ్యక్తి బుధవారం తన వ్యవసాయ చేనులో పనులు ముగించుకుని ఇంటి వచ్చే క్రమంలో కేస్లాగూడ సమీపంలో విద్యుత్ వైర్లు తెగి పడి పశువులపై పడ్డాయి. దీంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాయి. పశువులు వెనక నడుచుకుంటూ వస్తున్న ముస్తాఫాకు సైతం స్వల్పంగా గాయాలయ్యాయి. ప్రమాదా స్థలాన్ని పశువైద్యాధికారి సురేష్ సందర్శించి పశువులకు పంచనామా నిర్వహించారు. మృతి చెందిన ఎద్దుల విలువ సుమారు రూ.90 వేలు ఉంటుందని తెలిపారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

కెరమెరి, మే 7(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంతో పాటు మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో అక్రమ కట్టడాలు, అక్రమ భవనాలు ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ ఆదివాసీ సంఘం నాయకులు బుధవారం తహసీల్దార్ దత్తుప్రసాద్‌రావుకు విన టతి పత్రం అందజేశారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కోవ విజయ్‌కుమార్, సోము, రాజేశ్వర్, తుకారాం, దేవేందర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ ఇళ్ల పరిశీలన

కెరమెరి, మే 7 (ఆంధ్రజ్యోతి): కెరమెరి మండలం బాబేఝరి శివగూడలో నిర్మించిన మోడల్ ఇళ్లను రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఇంజనీర్ ఈశ్వరయ్య బుధవారం పరిశీలించారు. ఐటీడీఏ నిధులు ఒక్కో ఇంటికి ఐదు లక్షలు వెచ్చించి 13 నిర్మించారుర. ఈ సందర్భంగా ఈశ్వరయ్య లబ్ధిదారులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంట అధికారులు తదితరులు ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

ఆసిఫాబాద్, మే 7(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ నీటిపారుదల శాఖ ఈఈ కార్యాలయ సూపరింటెండెంట్‌గా కె రవీందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మంచిర్యాల జిల్లా నీటి పారుదల శాఖ ఎస్ఈ కార్యాలయంలో సీనియర్ అ సిస్టెంట్‌గా విధులు నిర్వహించి పదోన్నతిపై ఆసిఫాబాద్‌కు వచ్చారు.

మహిళా చట్టాలపై అవగాహన

ఆసిఫాబాద్, మే 7(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలోని బూర్గుడ గ్రామంలో బుధవారం షీ టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. షీ టీం విధులు, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షీ టీం కానిస్టేబుల్ స్వప్న, రజిత, శ్రీలత, స్వప్న, దినేష్ పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

జైనూర్, మే 7 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపటాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. బుధవారం మండలంలో పర్యటించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో ఉమేర్ హుస్సేన్, మండల ప్రత్యేక అధికారి గుణవంత్‌రావు, ఎంపీడీవో సుధాకర్, ఎంపీవో మోహన్ పాల్గొన్నారు.

విధులను అడ్డుకుంటే ..

ఆసిఫాబాద్‌రూరల్, మే 7 (ఆంధ్రజ్యోతి): నీటి పారుదల శాఖ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రశాంత్ అన్నారు. బుధవారం వట్టివాగు ప్రాజెక్టు అయకట్టు ప్రాంతంలో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు రావడంతో ఏఈ పవన్ కళ్యాణ్‌తో కలిసి పరిశీలించారు. రైతులు సహకరించాలని సూచించారు.

జిల్లాలో తాగునీటి సమస్య రానీయొద్దు



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాల్గొన్న సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

ఆసిఫాబాద్, మే 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో తాగు నీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కాగజ్‌నగర్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల పంచాయతీ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో తాగునీటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి పంపులు చెడి పోయినట్లయితే అదే రోజున మరమ్మతులు చేపట్టి ప్రజలకు నీటిని అందించాలని సూచించారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా , మిషన్ భగీరథ ఈఈ సిద్దికి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల పంచాయతీ అధికారులు మిషన్ భగీరథ ఇంజనీర్లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీడీవో అంజద్‌పాషా అనాన్నరు. బుధవారం ఆయన ప్రత్యేకాధికారి వెంకట్‌తో కలిసి పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. మంచినీటి వనరులు చేతి పంపులు చెడి పోయిన వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఏఈ విశ్వేశ్వర్, ఏపీఎం మల్లయ్య, కార్యదర్శులు పాల్గొన్నారు.

సిర్పూర్(యు), (ఆంధ్రజ్యోతి): మండలం తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కృష్ణారావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారులతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఈజీఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయం



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్‌రూరల్, మే 7 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం పదో తరగతిలో ప్రతిభ చాటిన గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు, వారి తల్లితండ్రులు, ప్రధానోపాధ్యాయులను ఆమె సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులు పని తీరును కొనియాడారు. ఉపాధ్యాయుల కృషితో ఫలితాలు సాధించారని విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత చదువుకు ఎటువంటి సహాయం కావాలన్నా వారికి అండగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో పీఎంఆర్‌సీ ఏసీఎంఓ పుర్కా ఉద్ధవ్, జీసీడీఓ శకుంతల, ఏటీడీవో చిరంజీవి, ఖమర్‌హుస్సేన్, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు పార్వతి, అనితా, గోపి, నారాయణ మూర్తి, అశోక్, నాందేవి, అనంత్, రవీందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): ఎంసీపీఐ పార్టీ వ్యవస్థాపక నేత మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ పోస్టర్లను బుధవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి చేతుల మీదుగా ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా సహయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ఈ నెల 12న వరంగల్ జిల్లా మచ్చాపూర్‌లో కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంసీపీఐయూ నాయకులు లక్ష్మి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోడు వ్యవసాయం చేస్తున్న ఒకరిపై కేసు

బెజ్జూరు, మే 7(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలంలోని పెద్దసిద్దాపూర్ గ్రామానికి చెందిన మెస్రం శంకర్ అనే వ్యక్తి పోడు వ్యవసాయాని పాల్పడుతుండడంతో కేసు నమోదు చేసినట్లు ఇన్‌చార్జి రేంజ్ అధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. పెద్దసిద్దాపూర్ గ్రామ సమీంలోని అటవీ ప్రాంతంలో ఎకరంపావులో పోడుకు పాల్పడడంతో పక్కా సమాచారం మేరకు అటవీ ప్రాం తంలో పరిశీలించామని తెలిపారు. పోడుకు పాల్పడినట్లు విచారణలో తేలడంతో అతడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

సిర్పూర్(టి), మే 7 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం డాక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో షరీఫ్, రాజుబాయి, ఇజహార్ హుస్సేన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

ఆసిఫాబాద్, మే 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దాంపూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో ఇల్లు, దుకాణం కాలిపోయాయి. ఫైర్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సురేష్ ఇంటిలో కిరాణ దుకాణం నడపుతున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు సిగరేట్ తాగి పడివేయడంతో మంటలు అంటుకునాన్నయి. దీంతో ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ అధికారి కార్తీక్, సిబ్బంది కుమారస్వామి, నరేష్, రమేష్, తులసీదాస్ అక్కడికి చేరుకుని మంటలను అర్పారు. అప్పటికే ఇల్లుతో పాటు దుకాణం కాలిపోయింది. రూ. 2 లక్షల నగదు, రెండు తులాల బంగారం, టీవీ ఫ్రీజ్, ఇతర ఇంటి వస్తువులు, స్టడీ సర్టిఫికెట్లు కాలిపోయాయని ఫైర్ అధికారి తెలిపారు.

పోరాటాల ఫలితంగానే అంగన్‌వాడీలకు న్యాయం

కాగజ్‌నగర్ టౌన్, మే 7 (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ పోరాటాల ఫలితంగానే అంగన్‌వాడీలను అప్‌గ్రేడ్ చేశారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో బుధవారం ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్స్‌ను 2024 జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేస్తూ ప్రకటించినా జీవో ఇవ్వకపోవ డంతో పెరిగిన వేతనాలు 12 నెలల నుంచి రాలేదన్నారు. ఈ వేతనాల కోసం పోరాటాలు, వినతులు చేపట్టినట్లు తెలిపారు. పలు నిరస నలు, ఆందోళనల ఫలితంగానే అంగన్‌వాడీ టీచర్స్ 306 జీవో విడుదల చేశారని అన్నారు. జీవో విడుదలకు తగ్గట్లుగానే 12 నెలల పెండింగ్ వేతనాల (ఏరియర్స్)పై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. త్రివేణి, గంగామణి, రాజేశ్వరి, వనిత, వినోద, జయగోల్దార్, మల్లేశ్వరి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం

దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు



సిర్పూర్(టి)లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

సిర్పూర్(టి), మే 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని అచ్చెల్లి, చీలపల్లి, భూపాలపట్నం, కేశవపట్నం గ్రామాల లబ్ధిదారులకు ఎంపీడీఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఎఫ్ఏ చాంద్‌పాషా, ఏపీఎం దుర్గయ్య పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ రూరల్, (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండలానికి సంబంధించిన రాజీవ్ యువ వికాస దరఖాస్తుల పరిశీలన ఇంట ర్వ్యూలు కొనసాగుతున్నాయి. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని ఎల్లారం, కౌటగూడ, మోతుగూడ గ్రామాల లబ్ధిదారులకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

సిర్పూర్(యు), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి అధికారులు ఇంటర్వ్యూలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణారావు, అధికారులు మండాడి గాగ్రు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న యువతీ యువకులకు ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. బాలాజీఅనుకోడ, కోయపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల ప్రత్యేకాధికారి సజీవన్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఖర్జి, తదితర గ్రామాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆల్బర్ట్, ఏపీఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.